



నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

ఎన్టీఆర్ కృష్ణా

ఆదివారం 3 ఆగస్టు 2025 పేజీలు 8


# గిరిజన న్యాయ జాగృతి కీలక మైలురాయి






- నల్సా సంవాద్‌తో ఆదివాసీల జీవితాల్లో వెలుగులు
- న్యాయ సేవలతో పాటు వారి అభివృద్ధికీ గొప్ప మార్గం
- ఉచిత న్యాయ సహాయ సేవలను, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి
- హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రవినాథ్ తిల్హారీ

**ఎ.కొండూరు, మేజర్ న్యూస్ :** రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ (ఎస్ఎల్ఎస్ఏ) చరిత్రలో గిరిజన న్యాయ జాగృతి కీలక మైలురాయి అని.. నల్సా సంవాద్ పథకంతో ఆదివాసీల జీవితాల్లో కొత్త వెలుగులు రానున్నాయని ఏపీ హైకోర్టు న్యాయమూర్తి, స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ జస్టిస్ రవినాథ్ తిల్హారీ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, కృష్ణా జిల్లా న్యాయసేవాధికార సంస్థ, ఎన్టీఆర్ జిల్లా పరిపాలనా యంత్రాంగం సంయుక్త ఆధ్వర్యంలో శనివారం ఎ.కొండూరు ఎస్ఎన్ కన్వెన్షన్ హాల్‌లో గిరిజన న్యాయ జాగృతి పేరుతో కొత్త మాడ్యూల్ న్యాయ సేవల శిబిరం జరిగింది. గిరిజనుల ఆరోగ్యం, హక్కుల రక్షణ, 2

అన్నదాత సుఖీభవ - పి.యం. కిసాన్ పథకంతో

## రైతులకు ఆర్థిక భద్రత

**జిల్లాలో 1,18,629 మంది రైతులకు రూ. 80 కోట్ల 77లక్షల లబ్ధి : కలెక్టర్ డా. జి. లక్ష్మీశ**



**ఎన్టిఆర్ జిల్లా మేజర్ న్యూస్ :** రైతుల ఆర్థిక స్థిరత్వానికి వ్యవసాయ రంగ బలోపేతం చేయడానికి అన్నదాత సుఖీభవ - పి.యం. కిసాన్ పథకం ద్వారా అందించే ఆర్థిక సాయం ఎంతగానో దోహదం చేస్తుందని జిల్లా కలెక్టర్ డా. జి లక్ష్మీశ అన్నారు. జి. కొండూరు మండలం కవులూరు గ్రామంలో శనివారం జరిగిన అన్నదాత సుఖీభవ - పి.ఎం కిసాన్ పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ పాల్గొని లబ్దిదారులైన రైతులకు ఆర్థిక సాయం చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో రైతు పాత్ర కీలకమని, రైతు సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నాయన్నారు. 2లో..



అన్నదాత సుఖీభవ పథకం అమలు


## నిబద్ధతకు నిదర్శనం

**అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకం ప్రారంభించిన ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యే వసంత**

**జి.కొండూరు మండలం కవులూరులో ఘనస్వాగతం పలికిన రైతులు**

**జి.కొండూరు, మేజర్ న్యూస్ :** గత వైసిపి ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని పట్టించుకో లేదు. నీటి పారుదల రంగాన్ని నిర్వీర్యం చేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధితో పాటు పేదలు, రైతులు సంక్షేమానికి ఎన్డీయే కూటమి పెద్ద పీట వేస్తుంది. అన్నదాత సుఖీభవ పథకం పీఎం కిసాన్ పథకంతో కలిసి అమలు చేయటం ఎన్డీయే కూటమి ప్రభుత్వం నిబద్దతకు నిదర్శమని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. జి.కొండూరు మండలం కవులూరు గ్రామంలో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)తో కలిసి ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు 'పీఎం కిసాన్ –అన్నదాత సుఖీభవ' పథకాన్ని లాంఛనంగా శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్‌ను ఘనంగా సత్కరించారు. మైలవరం నియోజకవర్గంలో సుమారు 30 వేల మంది మిగతా 2లో...

## దేశానికి రైతే వెన్నుముక



పంటల సాగు చేసే రైతులకు పెట్టుబడి సాయం అందించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకుంటున్నాయి...

రాష్ట్ర ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ళ నారాయణరావు

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** భారతదేశానికి రైతే వెన్నుముకని,పంటల సాగు చేసే రైతులకు పెట్టుబడి సాయం అందించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకుంటున్నాయని రాష్ట్ర ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ళ నారాయణరావు పేర్కొన్నారు. శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకాశం జిల్లా దర్శిలో అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకాన్ని లాంచనంగా ప్రారంభించి 46.85 లక్షల రైతు కుటుంబాలకు 2,342.92 కోట్ల రూపాయలను విడుదల చేసిన సందర్భంగా నగరంలోని కలెక్టరేట్ మీకోసం సమావేశ మందిరంలో మచిలీపట్నం నియోజకవర్గానికి చెందిన 7,526 రైతు కుటుంబాలకు 5.21 కోట్ల రూపాయల మెగా బ్యాంకు చెక్కును మిగతా 2లో...



# గిరిజన న్యాయ జాగృతి కీలక మైలురాయి

(మొదటిపేజీ తరువాయి)

సమస్యలకు పరిష్కారం లక్ష్యంగా జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జస్టిస్ రవినాథ్ తిల్హారీ మాట్లాడుతూ నల్సా సంవాద్ (ఎస్ఎఎంవిఎడి – స్ట్రెంథనింగ్ యాక్సెస్ టు జస్టిస్ ఫర్ మార్జినలైజ్డ్ వల్నరబుల్ ఆదివాసీస్ అండ్ డీనోటిఫైడ్/నోమాడిక్ ట్రైబ్స్) పథకం-2025 ప్రయోజనాలు, లీగల్ ఎయిడ్ క్లినిక్‌లు, గిరిజనుల సాధికారతకు దోహదం చేస్తాయన్నారు. ఎలాంటి వివక్షకు తావులేకుండా గిరిజనుల హక్కుల పరిరక్షణలో పారా లీగల్ వాలంటీర్లు, ప్యానెల్ న్యాయవాదులు కీలకపాత్ర పోషించనున్నారని.. ఈ సరికొత్త పథకం ద్వారా కేవలం న్యాయ సహాయ సేవలే కాకుండా గిరిజనుల అభివృద్ధికి గొప్ప మార్గం వేయడం జరుగుతుందని, ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల ద్వారా పూర్తిస్థాయి లబ్ధిజరిగేలా కృషిచేయడం జరుగుతుందన్నారు. గిరిజనుల సమాగ్రాభివృద్ధికి ఉన్న అడ్డంకులను గుర్తించి, తొలగించడం ముఖ్యమని.. కిడ్నీ వ్యాధుల ప్రభావిత ప్రాంతమైన ఎ.కొండూరులో ప్రజలు ఆరోగ్య హక్కుతో పాటు ఇతర అన్ని హక్కులు పొందేలా చేయడంలో ప్రభుత్వ విభాగాలు, న్యాయ వ్యవస్థ సమష్టి కృషి కీలకమన్నారు. వైద్య శిబిరాల ద్వారా నిరంతర నాణ్యమైన వైద్య సేవలు అందించడంతో పాటు లీగల్ ఎయిడ్ క్లినిక్‌లు తాత్కాలికంగా కాకుండా శాశ్వతంగా సేవలు అందిస్తాయన్నారు. ఈ కార్యకలాపాలను రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ నిరంతరం పర్యవేక్షిస్తుందని, రాజ్యాంగం కల్పించిన హక్కులు గిరిజనులు పొందేలా చేయిచేయి కలుపుదామని జస్టిస్ రవినాథ్ తిల్హారీ పేర్కొన్నారు.

**కొత్త ఆలోచనలతో కొత్త జీవితం**

**కృష్ణా డీఎల్ఎస్ఏ ఛైర్‌పర్సన్, ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జ్ జి.గోపి**

కృష్ణా డీఎల్ఎస్ఏ ఛైర్‌పర్సన్, ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జ్ జి.గోపి మాట్లాడుతూ ప్రభుత్వం, ప్రజలను అనుసంధానిస్తూ రాష్ట్ర, జిల్లా న్యాయసేవాధికార సంస్థలు సేవలు అందిస్తున్నాయని, ఈ సేవలపై ప్రజలు అవగాహన పెంపొందించుకొని, సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. న్యాయం దృష్టిలో అందరూ సమానులేనని.. ఏ ఒక్కరూ ఆర్థిక, ఇతర సమస్యల కారణంగా న్యాయాన్ని పొందే అవకాశాలను కోల్పోకుండా ఉండేందుకు ఉచిత న్యాయ సహాయం అందించడం జరుగుతోందని పేర్కొన్నారు. సంవాద్ స్కీమ్‌ను సద్వినియోగం చేసుకొని, స్వీయ క్రమశిక్షణతో, కొత్త ఆలోచనలతో గిరిజనులు అభివృద్ధి పథంలో పయనించాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఎ.కొండూరు ప్రాంతంలో ఉచిత న్యాయ సేవలు, పారా లీగల్ వాలంటీర్ల సేవలు, నవోదయం అమలు, ఉచిత వైద్య శిబిరాలను జి.గోపి క్షుణ్ణంగా వివరించారు.

**స్వర్ణాంధ్ర దిశగా ఇదో గొప్ప ముందడుగు: కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర సాధన దిశగా చేస్తున్న ప్రయాణంలో గిరిజనులను జాగృతం చేసి వారి సమగ్రాభివృద్ధికి ఉపయోగపడే గొప్ప కార్యక్రమం ఇదని.. న్యాయ సేవాధికార సంస్థల సేవలను సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా ఎదగాలని సూచించారు. పీఎం జన్‌మన్, ధాత్రి ఆభా – జన భాగిధరి అభియాన్, పీఎం సూర్యఘర్ వంటివాటిని ఉపయోగించుకోవాలన్నారు. అటవీ హక్కుల చట్టం, 2006 కింద ఎస్‌టీ రైతులకు 434 ఆర్‌వోఎఫ్ఆర్ పట్టాలకుగాను 684 ఎకరాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వినూత్న పీ4 విధానం, కిడ్నీ వ్యాధి ప్రభావిత ప్రాంతాల్లో ప్రభుత్వ సేవలు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీస్ చట్టం పటిష్ఠ అమలు, జల్ జీవన్ మిషన్ పనులు, బాధితులకు పరిహారం, నియోజకవర్గాల దార్శనిక ప్రణాళికలు, తలసరి ఆదాయంలో పెరుగుదలకు తీసుకుంటున్న చర్యలు, 15 శాతం సుస్థిర వార్షిక ఆర్థిక వృద్ధి సాధనకు చర్యలు వంటివాటిని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు.

**గిరిజనులకు అండగా పోలీసు వ్యవస్థ: సీపీ రాజశేఖరబాబు**

గిరిజనుల అభ్యున్నతికి ప్రభుత్వాలు వివిధ పథకాలు, కార్యక్రమాలను అమలు చేస్తున్నాయని.. వాటిపై అవగాహన పెంపొందించుకొని సద్వినియోగం చేసుకోవాలని పోలీస్ కమిషనర్ ఎస్‌వీ రాజశేఖరబాబు అన్నారు. మానవ హక్కుల ఉల్లంఘనకు తావులేకుండా, రాజ్యాంగం ప్రసాదించిన హక్కుల పరిరక్షణకు సమష్టిగా కృషిచేయాల్సిన అవసరముందన్నారు. బడుగుబలహీన వర్గాలపై అరాచకాలకు అడ్డుకట్ట వేసేందుకు ప్రతి గ్రామంలో, తండాలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీస్ చట్టాన్ని పటిష్టంగా అమలుచేస్తున్నామని.. బాధితులకు సత్వర న్యాయం జరిగేలా కృషిచేస్తున్నట్లు తెలిపారు. నాటుసారా రహిత జిల్లా లక్ష్యంగా నవోదయం 2.0 కార్యక్రమాన్ని అమలుచేస్తూ పరివర్తనకు కృషిచేస్తున్నట్లు సీపీ వివరించారు. కార్యక్రమంలో భాగంగా జిల్లా న్యాయసేవాధికార సంస్థ (డీఎల్ఎస్ఏ), వైద్య ఆరోగ్య శాఖ, సాంఘిక సంక్షేమం, గిరిజన సంక్షేమం, వ్యవసాయం, ఉద్యాన, విభిన్న ప్రతిభావంతులు, మైనారిటీ తదితర శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లను జస్టిస్ రవినాథ్ తిల్హారీ.. అధికారులతో కలిసి పరిశీలించారు. లబ్ధిదారులకు మెడికల్ కిట్లు అందజేశారు. ఎ.కొండూరు మండలంలోని 32 స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ (2025-26 జులై)కి సంబంధించి రూ. 4.70 కోట్ల చెక్‌ను అందించారు. అదేవిధంగా 32 మంది ఎంటర్‌ప్రెన్యూర్లకు స్త్రీనిధి మహిళా బ్యాంకు ద్వారా రూ. 30 లక్షల చెక్‌ను, నవోదయం 2.0 కార్యక్రమంతో 15 కుటుంబాలకు జీవనోపాధి కోసం రూ. 10 లక్షల సీఎస్ఆర్ నిధుల చెక్‌ను అందజేయడం జరిగింది.

కార్యక్రమంలో ఏపీ ఎస్ఎల్ఎస్ఏ మెంబర్ సెక్రటరీ బీఎస్‌వీ హిమబిందు, డిప్యూటీ సెక్రటరీ డా. హెచ్.అమర రంగేశ్వరరావు, డీఎల్ఎస్ఏ కార్యదర్శి, సివిల్ జడ్జ్ (సీనియర్ డివిజన్) కేవీ రామకృష్ణయ్య, తిరువూరు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సీహెచ్ వెంకటరెడ్డి, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, తిరువూరు ఆర్‌డీవో కె.మాధురి, వివిధ శాఖల అధికారులు, ప్రజలు హాజరయ్యారు.

# దేశానికి రైతే వెన్నుముక

(మొదటిపేజీ తరువాయి)

రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆర్టీసీ చైర్మన్ మాట్లాడుతూ సూపర్ 6 కార్యక్రమాల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నిటిని నెరవేరుస్తూ విజయవంతంగా అమలు చేస్తోందన్నారు. ఇందులో భాగంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కింద 3 వేల రూపాయల పింఛనును 4వేల రూపాయలకు ఒకేసారి పెంచడం జరిగిందన్నారు. తల్లికి వందనం పథకం కింద ఒక ఇంటిలో ఎంతమంది చదువుకునే పిల్లలు ఉంటే అంతమందికి ఒక్కొక్కరికి 15వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందించామన్నారు. మెగా డీఎస్సీ నోటిఫికేషన్ను జారీ చేశామని త్వరలో ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేస్తామన్నారు. దీపం పథకం కింద సంవత్సరానికి 3 గ్యాస్ సిలిండర్ లను ఉచితంగా అందజేస్తున్నామన్నారు. ఈనెల 15వ తేదీ నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. 18 సంవత్సరాలు దాటిన ఆడబిడ్డలకు ఆడబిడ్డ నిధి పథకం త్వరలో అమలు చేస్తామన్నారు.దేశం, రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే రైతులు బాగుండాలన్నారు. నేడు అన్నదాత సుఖీభవ పథకం కింద అర్హులైన రైతులందరికీ 20 వేల రూపాయలను సాగు కోసం పెట్టుబడి సాయంగా మూడు విడతలుగా అందజేస్తున్నామన్నారు. ఇందులో తొలివిడతగా నేడు ఒక్కో రైతుకు 7000 రూపాయలు ఇస్తున్నామని, అందులో 5000 రూపాయలు రాష్ట్ర ప్రభుత్వము, 2000 రూపాయలు కేంద్ర ప్రభుత్వం సమకూరుస్తున్నాయన్నారు. భారత ప్రధానమంత్రి నేడు 2000 రూపాయల కేంద్ర నిధులను వారణాసిలో విడుదల చేశారన్నారు. జిల్లాలో 1,33,856 రైతు కుటుంబాలకు అన్నదాత సుఖీభవ పథకం కింద ఒక్కొక్కరికి 5 వేల రూపాయల చొప్పున మొదటి విడతగా 66.93 కోట్ల రూపాయలు, 1,13,641 రైతు కుటుంబాలకు పీఎం కిసాన్ పథకం కింద ఒక్కొక్కరికి 2,000 రూపాయిలు చొప్పున 22.73 కోట్ల రూపాయలు మొత్తం 89.66 కోట్ల రూపాయలు జమ చేయడం జరిగిందన్నారు. ఒకప్పుడు ప్రపంచంలో మన దేశం వ్యవసాయ రంగంలో అగ్రగామిగా ఉండేదన్నారు. దేశంలో రైతులు అధిక వర్షాలు, వర్షాభావం వలన పంటలు నష్టపోయి దుర్భర జీవితం గడుపుతున్నారన్నారు. రైతులకు అనేక రకాల రాయితీలు ప్రభుత్వం కల్పిస్తుందని, మద్దతు దొర కల్పించి దాన్యం కొనుగోలుకు చర్యలు తీసుకుంటుందన్నారు. వర్షాల వలన పంటలు దెబ్బతింటే నష్ట పరిహారం అందించడంతోపాటు ఆ ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను ఆదుకుంటుందన్నారు. అన్నదాత సుఖీభవ పథకంలో నిబంధనలను కచ్చితంగా అనుసరించి అర్హులైన రైతులను ఎంపిక చేసి వారికి పెట్టుబడి సాయం అందిస్తున్నామన్నారు.మచిలీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచే నాని మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందన్నారు. భారత ప్రధానమంత్రి ప్రసంగాన్ని, నిధుల విడుదలను రాష్ట్ర ముఖ్యమంత్రి బ్యాంకు చెక్కుల పంపిణీని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షించామన్నారు. సూపర్ సిక్స్ లో భాగంగా అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం నేడు అమలు చేసిందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి మూడు విడతలుగా రైతులకు 20 వేల రూపాయల పెట్టుబడి సాయం అందిస్తున్నాయన్నారు. అందులో తొలి విడతగా 7వేల రూ పాయలను రైతుల బ్యాంకు ఖాతాలో జమ చేస్తున్నామని, అందులో రాష్ట్ర ప్రభు త్వం 5000 రూపాయలు, కేంద్ర ప్రభుత్వం 2000 రూపాయలు ఇస్తున్నాయ న్నారు. మచిలీపట్నం నియోజకవర్గంలో 7,526 రైతు కుటుంబాలకు 5.21 కోట్ల రూపాయలను మొదటి విడతగా అందజేస్తున్నామన్నారు. మార్కెట్ యార్డులో రైతులు పండించిన వ్యవసాయ ఉత్పత్తులను భద్రపరుచుకుని 75% రుణాలను పొందే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులైన రైతులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమకు పంట సాగు కోసం పెట్టుబడి సాయం మరింత పెంచి ఆదుకుంటునందుకు సంతోషాన్ని వ్యక్తపరిచారు. తమకు సహాయం చేసిన ప్రధానమంత్రి,రాష్ట్ర ముఖ్యమంత్రిలకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గోపు సత్యనా రాయణ, మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, వ్యవసాయ శాఖ ఏడి మణిధర్, ఏవో హారిక, స్థానిక నాయకులు లంకె శేషగిరి, గల్లా తిమోతి, పలువురు రైతులు పాల్గొన్నారు.

### అన్నదాత సుఖీభవ - పి.యం. కిసాన్ పథకంతో

# రైతులకు ఆర్థిక భద్రత..

(మొదటిపేజీ తరువాయి)

రైతు సంక్షేమమే ధ్యేయంగా సబ్సిడీ పై విత్తనాలు ఎరువులు పంపిణీ, పంట వేసేనాటికి అవసరమైన పెట్టుబడి సాయం, పండిరచిన ఉత్పత్తులకు కనీస మద్దతుధర కల్పించడం వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తు న్నాయన్నారు. పీఎం కిసాన్ పథకం కింద మూడు విడతలగా 6000 రూపా యలు, రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం కింద ప్రతి రైతు కుటుం బానికి 14 వేల రూపాయలు కలిపి మొత్తంగా 20వేల రూపాయలను అందించడం జరుగుతుందన్నారు. మొదటి విడతగా జిల్లాలో 1,18,629 మంది రైతు కుటుంబాలకు రూ. 80 కోట్ల 77లక్షల లబ్ది చేకూర్చామన్నారు. రైతులకు ఆధునిక పరికరాలను, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించడమే కాకుం డా డ్రోన్ల ద్వారా సాగుకు సహకారం అందిస్తున్నామన్నారు. అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులు వినియోగించుకోవాలన్నారు. సేంద్రీయ వ్యవసాయం వైపు రైతులు మొగ్గుచూపాలన్నారు. అర్హత ఉన్న పతి రైతుకు ఈ పథకం ద్వారా లబ్ది చేకూరుతుందని, సాంకేతిక కారణాలతో ఎవరికైన అందక పోతే రైతు సేవా కేంద్రాలను సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ లబ్దిదారులైన రైతులకు 20 కోట్ల 19 లక్షల చెక్కును జిల్లా కలెక్టర్ లక్ష్మీశ అందజేశారు.

# అన్నదాత సుఖీభవ పథకం అమలు నిబద్ధతకు నిదర్శనం

(మొదటిపేజీ తరువాయి)



అన్నదాతలకు రూ.20.19 కోట్ల రూపాయలు 'పీఎం కిసాన్-అన్నదాత సుఖీభవ' పథకం కింద రైతుల ఖాతాల్లో పెట్టుబడి సాయాన్ని జమ చేస్తున్నట్లు ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాదు పేర్కొన్నారు. రైతన్నల ఆనందోత్సాహల నడుమ పూర్తిగా పండుగ వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమంలో పీఎం మోడీ వారాణసిలో 'పీఎం కిసాన్' నిధులు విడుదల, దర్శిలో సీఎం చంద్రబాబు 'అన్నదాత సుఖీభవ' కార్యక్రమాలను ఆన్ లైన్లో వీక్షించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ఎన్డీయే కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం చేస్తున్న కృషిని వివరించారు. రైతు కుటుంబాలకు కేంద్ర సాయంతో కలిపి ఏడాది రూ.20 వేల రూపాయలు మూడు విడతలుగా అందజేస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం కిసాన్ పథకంతో అనుసంధానం చేసి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ హామీని నెరవేరుస్తున్నట్లు చెప్పారు. ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 46,85,838 రైతు కుటుంబాలు లబ్ధి పొందుతాయని చెప్పారు. ఏడాదికి కేంద్రం ఇచ్చే రూ.6 వేల సాయంతో కలిపి, రాష్ట్రప్రభుత్వం మరో రూ.14 వేలు ఇవ్వనుందన్నారు. మొదటి విడతగా రైతులకు ఏడు వేల రూపాయలు వారి ఖాతాల్లో జమకానున్నట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా రైతులకు పెట్టుబడి సాయం, పంట నష్టాల నివారణకు ఆర్థిక భరోసా కల్పించడం జరుగుతోందన్నారు. ఈ పథకం రాష్ట్రంలో వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తోందన్నారు. అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలను అమలు చేయటంలో అవిశ్రాంతంగా కృషి చేస్తుందన్నారు. సూపర్ సిక్స్ హామీలైన దీపం కింద మూడు ఉచిత సిలిండర్లు, ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం, ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పెంపు, అన్నదాత సుఖీభవలను ప్రభుత్వం అమలు చేసిందన్నారు.. ఆగస్టు 15 నుంచి స్త్రీ శక్తి కింద మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణ సౌకర్యం కూడా కల్పిం చనున్నట్లు ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), నియోజకవర్గ బీజేపీ ఇంఛార్జి నూతులపాటి బాలకోటేశ్వరరావు (బాల), వ్యవసాయ శాఖ అధికారులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల శ్రేయస్సుకే కృషి చేస్తున్న కూటమి ప్రభుత్వం





**కంచికచర్ల, ఆగస్టు 2, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నందిగామ నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ కార్యక్రమం ద్వారా రైతులకు ఆర్థిక సహాయం అందజేస్తూ తన నిబద్ధతను చాటుకుంది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య జిల్లా అధికార యంత్రాంగంతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలోని 30,216 మంది రైతు లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ. 5,000 చొప్పున మొత్తం రూ. 15.108 కోట్ల ఆర్థిక సహాయం అందించబడింది. అలాగే, ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (పిఎం కిసాన్) పథకం కింద 28,054 మంది రైతులకు ఒక్కొక్కరికి రూ. 2,000 చొప్పున రూ. 5.6108 కోట్లు డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ (డీబీటీ) ద్వారా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయబడుతున్నాయి. ఈ కార్యక్రమం రాష్ట్రంలోని రైతుల ఆర్థిక భారాన్ని తగ్గించి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి కూటమి ప్రభుత్వం చేపట్టిన 'సూపర్ సిక్స్' హామీల్లో ఒక ముఖ్యమైన భాగం. ఈ పథకం ద్వారా రైతులు విత్తనాలు, ఎరువులు, ఇతర వ్యవసాయ ఖర్చుల కోసం ఆర్థిక సహాయం పొందడమే కాకుండా, వ్యవసాయ రంగంలో స్థిరత్వం, సమృద్ధిని సాధించే దిశగా అడుగులు వేయగలుగుతారు.తంగిరాల సౌమ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ వెళ్తోందని తెలిపారు. "రైతుల సంక్షేమం కోసం అన్నదాత సుఖీభవ పథకం ఒక మైలురాయి. ఈ పథకం ద్వారా నందిగామ నియోజక వర్గంలోని వేలాది రైతులకు ఆర్థిక ఊతం అందుతుంది. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేసిన జిల్లా అధికార యంత్రాంగానికి, అలాగే ఈ పథకాన్ని రూపొందించి అమలు చేస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము" అని ఆమె అన్నారు.ఈ కార్యక్రమం కింద రైతులకు అందిన ఆర్థిక సహాయం వారి వ్యవసాయ కార్యకలాపాలను మరింత సమర్థవంతంగా నిర్వహించడానికి ఉపయోగపడుతుందని,రైతుల ఆర్థిక స్థితిని బలోపేతం చేయడంతో పాటు వారి జీవనోపాధిని మెరుగుపరుస్తుందని తంగిరాల సౌమ్య విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ పథకం రైతులకు కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాకుండా, వారిలో ఆత్మవిశ్వాసాన్ని, ఆశాభావాన్ని నింపే ఒక సంకేతంగా నిలుస్తుందని ఆమె పేర్కొన్నారు.అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు అందిన ఈ ఆర్థిక సహాయం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వ్యవసాయ రంగం సమృద్ధికి, రైతుల సంక్షేమానికి ఒక బలమైన ఆధారంగా నిలుస్తుంది.ఈ కార్యక్రమం రైతాంగానికి కొత్త ఉత్తేజాన్ని, ఆర్థిక స్థిరత్వాన్ని అందిస్తూ, కూటమి ప్రభుత్వం యొక్క రైతు సంక్షేమ హామీలను నెరవేర్చే దిశగా ఒక ముఖ్యమైన అడుగుగా నిలుస్తుందని ఆమె తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికార యంత్రాంగం, నియోజకవర్గ పరిశీలకులు బచ్చుల సుబ్రహ్మణ్యం బోస్, మార్కెట్ యార్డ్ చైర్మన్లు కోగంటి వెంకట సత్యనారాయణ బాబు, పిట్టల శ్రీదేవి, లాల్ బహుదూర్ లెఫ్ట్ కెనాన్ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ కోట వీరబాబు, మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి, వివిధ హోదాల రైతు నేతలు,క్లస్టర్ ఇన్చార్జులు, కూటమి నేతలు, తెదేపా నేతలు,కార్యకర్తలు, అభిమానులు,పార్టీ సానుభూతిపరులు తదితరులు పాల్గొన్నారు.

# శృంగారపు సారధికి పిహెచ్ డి పట్టా

**సెకండరి గ్రేడ్ విద్యార్థుల విద్యా ప్రగతి- కుటుంబ పరిస్థితులు విద్యా విషయిక అనే అంశం పరిశోదన**

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నుంచి ప్రదానం**



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** కొండపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఎ బి యం పేట ప్రధానోపాధ్యాయుడు త్వంగారపు సారధి ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నుండి. (పి.హెచ్.డి) పట్టాను పొందారు.ఆయన తన పరిశోధనాంశంగా సెకండరి గ్రేడ్ విద్యార్థుల విద్యా ప్రగతిపై కుటుంబ పరిస్థితులు విద్యా విషయిక (ఫ్యామిలీ ఎన్విరాన్మెంట్) ఆందోళన ఏ విధమైన ప్రభావం చూపుతోందనే అంశంపై పరిశోధన నిర్వహించి థీసిస్ సమర్పించారు. నేటి ఆధునిక సమాజంలో ఇది ఒక ప్రత్యేక ఆధ్యయనాంశంగా భావించి ఈ టాపిక్ ను ఎంచుకున్నట్లు ఆయన తెలిపారు.

తన ఈ పరిశోధనా కార్యక్రమానికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించిన జిల్లా విద్యాశాఖాధికారి వి.సుబ్బారావు, ఇబ్ర హీంపట్నం మండల విద్యాశాఖాదికారులు చెరుకూరి పుష్పలత, వీరాస్వామిలకు కృతజ్ఞతలు తెలిపారు. అంతే గాక తన పరిశోధనకు మార్గదర్శి (గైడ్)గా వ్యవహరించిన డాక్టర్.జెర్. ప్రియదర్శిని హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ ఏడ్యుకేషన్ బ్రహ్మజీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా సారధికి ఎంఈఓ పుష్పలత అభినందనలు తెలిపారు.ఉపాధ్యాయ మిత్రులు ఖాసిం, ఆత్మీయ మిత్రుడు వల్లపు నరేంద్ర, తదితర సంఘాల నాయకులు ఉపాధ్యాయు జోరప్ బాకెంట్ పట్టా పొందినందకు ప్రత్యేక అభినందనలు, శుభాకాక్షలు తెలిపారు.ఆయన కృషి ఇతరులకు స్ఫూర్తి దాయకమన్నారు.

# మహిళల సాధికారతకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణా తరగతులు



**కంచికచర్ల, ఆగస్టు 2, మేజర్ న్యూస్ :** మండల కార్యాలయం సమీపంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య బీసీ కార్పొరేషన్, కాపు కార్పొరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో మహిళల కోసం ఉచిత కుట్టు మిషన్ శిక్షణా తరగతులను అధికారులతో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం మహిళల సాధికారత, ఆర్థిక స్వావలంబనను ప్రోత్సహించే లక్ష్యంతో రూపొందించబడింది.ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, "మహిళలు ఆర్థికంగా బలోపేతం కావడం ద్వారా సమాజంలో వారి స్థానం మరింత గౌరవప్రదంగా మారుతుంది. ఈ ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమం ద్వారా, బీసీ, కాపు, ఆర్థికంగా వెనుకబడిన మహిళలకు నైపుణ్యం అందించి, వారు స్వయం ఉపాధి పొందేలా చేయడమే మా లక్ష్యం," అని పేర్కొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం కింద, 90 రోజుల పాటు నిపుణుల మార్గదర్శకత్వంలో కుట్టు నైపుణ్యాలను నేర్చుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా 1,02,832 మంది మహిళలకు లబ్ధి చేకూర్చేలా రూపొందించబడిందని, ఇందులో బీసీ వెల్ఫేర్ కార్పొరేషన్ ద్వారా 46,044 మంది, ఈడబ్ల్యూఎస్ విభాగం నుండి 45,772 మంది, కాపు కార్పొరేషన్ ద్వారా 11,016 మంది లబ్ధిదారులు ఎంపిక చేయబడ్డారని అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 255 కోట్లు కేటాయించింది, ఇది టీడీపీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం మహిళల సంక్షేమం పట్ల చూపుతున్న నిబద్ధతను సూచిస్తుంది.శిక్షణలో భాగంగా, టైలరింగ్‌లో ఆధునిక పద్ధతులు, డిజైనింగ్, కొలతలు తీసుకోవడం, వివిధ రకాల దుస్తుల తయారీ వంటి అంశాలపై శిక్షణ ఇవ్వబడుతుంది. ఈ కార్యక్రమం మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించడమే కాకుండా, వారి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో కూడా సహాయపడుతుందని తంగిరాల సౌమ్య ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమ ప్రారంభోత్సవంలో స్థానిక అధికారులు, బీసీ, కాపు కార్పొరేషన్ ప్రతినిధులు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ ఉచిత శిక్షణ కార్యక్రమం మహిళల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో, ఆర్థిక స్వాతంత్ర్యం సాధించడంలో కీలక పాత్ర పోషిస్తుందని అందరూ అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి వెంకట సత్యనారాయణ బాబు, అధికారులు, కూటమినేతలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## దేశ ప్రజల్లో పెరుగుతున్న ఓవర్ థింకింగ్!





**విజయవాడ మేజర్ న్యూస్:** సెంటర్ ఫ్రెష్, యూ గోవ్ సంయుక్తంగా నిర్వహించిన తాజా జాతీయ స్థాయి అధ్యయనం భారతదేశంలో అతి అలోచనలో రోజువారీ జీవన శైలిలో ఎంత ప్రభావవంతగా ఉందో వెల్లడించింది. ఇది సంక్షోభ సమయంలోనే కాకుండా, అత్యంత సాధారణమైన నిర్ణయాల్లో కూడా అతి అలోచనల కనిపిస్తోందని ఈ నివేదిక చెబుతోంది. ఇటివలి కాలంలోనే తొలిసారిగా వెలువడిన ఈ 'సెంటర్ ఫ్రెష్ ఇండియా ఓవర్ థింకింగ్ రిపోర్ట్' ప్రకారం, భారతీయులలో 81 శాతం మందికి రోజుకి మూడు గంటలకు పైగా ఓవర్ థింకింగ్ చేస్తూ గడిపే అలవాటు ఉంది. వారిలో ఒక్కో వ్యక్తిలో నలుగురు ఈ అలవాటు తమకు నిరంతరం ఉన్నదిగా అంగీకరించారు. వాట్సాప్ మెసేజ్‌కి ఎలా స్పందించాలో, భోజనానికి ఏం తినాలో, లేదా ఇన్‌స్టాగ్రామ్‌లో ఏ ఫోటో పోస్ట్ చేయాలో వంటి చిన్న చిన్న విషయాల విషయంలో కూడా ప్రజలు ఆలోచనల ఊబిలో మునిగిపోతున్నారని ఈ డేటా స్పష్టం చేస్తోంది. ఈ ప్రవృత్తి వయస్సు, ప్రాంతం అనే భేదాలు లేకుండా దేశమంతా వ్యాపించి ఉంది. రెస్టారెంట్‌లో డిష్ ఎంపిక చేయడం రాజకీయ నాయకుడిని ఎంచుకోవడంకన్నా ఎక్కువ ఒత్తిడిగా అనిపిస్తోందని 63 శాతం మంది భారతీయులు తెలిపారు. ఈ సంఖ్య దక్షిణ భారతదేశంలో మరింతగా ఉంది. ఇక్కడ 69 సాటన్ మంది ఈ విషయాన్ని అంగీకరించారు. అంటే, సాధారణమైన రోజువారీ ఎంపికలే మనకు ఎక్కువ గందరగోళాన్ని కలిగిస్తున్నాయని 'ఇండియా ఓవర్ థింకింగ్ రిపోర్ట్' స్పష్టం చేస్తోంది. సెంటర్ ఫ్రెష్ దాని శీతల మింటీ జెల్ కోర్‌తో ఆ ఓవర్ థింకింగ్ చక్రాన్ని బ్రేక్ చేయడంలో సహాయపడుతుంది.

## స్మార్ట్ మీటర్ల బిగింపు రద్దు చేయాలి



**మొవ్వ మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యుత్ చార్జీలు పెంచబోమంటూనే ట్రూ ఆఫ్ పేరుతో 12,771 కోట్ల రూపాయల భారాన్ని ప్రజలపై మోపేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుం దని ప్రతినిధులు శీలం నారాయణరావు చెరుకు శ్రీనివాసరావు పేర్కొన్నారు. విద్యుత్ చార్జీల పెంపు స్మార్ట్ మీటర్ల బిగింపు రద్దు చేయాలని ఈనెల 5వ తేదీన కూచిపూడి సెంటర్లో ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇప్పటికే 15,485 కోట్ల రూపాయలను సర్దుబాటు చార్జీల కింద ప్రజలపై భారం పోయారని విద్యుత్ చార్జీలు కూటమినేతలు ఎన్నికల్లో హామీ ఇచ్చిన విషయం మరచి ప్రజలపై పెనుభారం మోపేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. విద్యుత్ చార్జీల పెంపు స్మార్ట్ మీటర్ల బిగింపు%యి% వెంటనే రద్దు చేయాలని ప్రజా సంఘాల ఐక్యవేదిక ప్రతినిధులు శీలం నారాయణరావు, చెరుకు శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## పేదలకు అండగా సీఎంఆర్ఎఫ్



**జి కొండూరు మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు అండగా నిలుస్తుందని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. ఇప్పటివరకు మైలవరం నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వ హయాంలో సుమారు రూ.6.5 కోట్ల వరకు సీఎం సహాయ నిధి మంజూరు చేసినట్లు వెల్లడించారు. జి.కొండూరు మండలం కవులూరు గ్రామంలో పలువురు లబ్ధిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులను, ఎల్ఓసిని ఎమ్మెల్యే కృష్ణప్రసాదు శనివారం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణప్రసాదు మాట్లాడుతూ ఇంకా మిగిలి ఉన్న సీఎంఆర్ఎఫ్ దరఖాస్తులకు త్వరలోనే ఆర్థిక సాయం మంజూరు అవుతుందన్నారు. మైలవరం నియోజవర్గానికి రికార్డు స్థాయిలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆర్థిక సాయం అందినట్లు వెలడించారు. దీనిద్వారా సాయం పొందుతున్న లబ్ధిదారులు, ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వారు ఆరోగ్యం బాగుండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## చంద్రబాబు, పవన్ చిత్రపటాలకు ధాన్యాభిషేకం



**పెడన, మేజర్ న్యూస్ :** ఇచ్చిన మాట ప్రకారం రైతులకు అన్నదాన సుఖీభవ పథకం కింద రైతుల ఖాతాల్లో నగదు చేసిన నేపథ్యంలో కూటమి ప్రభుత్వానికి రుణ పడి ఉంటామని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పెనుమల్లి సచివాలయంలో ధాన్యాభిషేకం నిర్వహించామని జడ్పిటిసి అర్జా నగేష్ తెలిపారు. ఈ మేరకు పెనుమల్లి సచివాలయంలో చంద్రబాబు పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు ధాన్యబిషేకాలు రైతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఒక ప్రకటనలో మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ, ప్రధానమంత్రి స్వామి యోజన పథకాల కింద నియోజకవర్గానికి 16 కోట్ల 14 లక్షల రూపాయలు మంజూరయ్యాయని తెలిపారు. అన్నదాత సుఖీభవ పథకం కింద 12 కోట్ల పదిలక్షలు పీ ఎం కిసాన్ యోజన పథకం కింద నాలుగు కోట్ల నాలుగు లక్షలు రైతుల ఖాతాలో జమ అయ్యాయి అని పేర్కొన్నారు. దీనివల్ల మొత్తం నియోజవర్గంలో గల నాలుగు మండలాల్లో 44383 మంది రైతులు లబ్ధి పొందారని చెప్పారు. జనసేన పార్టీ మండల అధ్యక్షుడు ఊసా వెంకయ్య జడ్పీ హైస్కూలు ఎస్ఎంసి చైర్మన్ కాట్రగడ్డ నాగరాజు వి ఆర్ వో శ్రీనివాస్ పంచాయతీ కార్యదర్శి తదితరులు ఉన్నారు.

## పేదలకు డాక్టర్ సిఎల్ ఉచిత కార్పొరేట్ వైద్య సేవలు




**గుడ్లవల్లేరు ఆగస్టు 2 మేజర్ న్యూస్ :** రాష్ట్ర బిజెపి సీనియర్ నాయకులు డాక్టర్ సి.ఎల్ వెంకటరావు ఆధ్వర్యంలో గుడ్డవల్లేరులోని జన్మభూమి మెడికల్ క్యాంపులో శనివారం వందలాది మంది రోగులకు వివిధ రుగ్మతలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఏలూరు సెయింట్ జోసెఫ్ డెంటల్ వారి వైద్యులు రోగులకు దంత వైద్య పరీక్షలు చేశారు. విజయవాడ సివిఆర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారి వైద్యులు రోగులకు గుండె పరీక్షలు చేశారు. మచిలీపట్నం నాగమణి రెటీనా ఇన్స్టిట్యూట్ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ వైద్యులు డాక్టర్ పవన్ కుమార్ గొరిపర్తి వైద్య బృందంచే నేత్ర వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి కళ్ళజోళకు సిఫారసు చేశారు. అవసరమైన రోగులకు ఉచిత మందులు పంపిణీ చేపట్టారు. పాతికేళ్లుగా జన్మభూమి కోసం పాటుపడుతున్న డాక్టర్ సిఎల్ వెంకటరావును రాష్ట్ర టిడిపి నాయకుడు గుత్తా చంటి తదితరులు దుశ్శాలువాలతో సన్మానించి, పూల మాలలు వేశారు. అలాగే ఆదివారం విజయవాడ కామినేని హాస్పిటల్ వారు, హోమియో వైద్యులు, ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి వారు తమ వైద్య శిబిరంలో వైద్య సేవలు అందించనున్నారని డాక్టర్ సి ఎల్ వెంకటరావు పేర్కొన్నారు.

## మలకపట్నం అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో బందెల థామస్ డేవిడ్ నోబెల్ జన్మదిన వేడుకలు




**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మలకపట్నం అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో బందెల థామస్ డేవిడ్ నోబెల్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించటం జరిగింది. వైస్సార్సీపీ.రాష్ట్ర నాయకులు, మాజీ డిప్యూటీ మేయర్ బందెల కవిత భర్త డాక్టర్ బందెల థామస్ డేవిడ్ నోబెల్ పుట్టినరోజు పురస్కరించుకొని స్థానిక గుప్తా సెంటర్ రియల్ ఎస్టేట్ కార్యాలయంలో మలకపట్నం అభివృద్ధి కమిటీ సభ్యులు కేక్ కటింగ్ కార్యక్రమం ఏర్పాటు చేసినారు స్థానిక పెద్దలు కొడాలి అజయ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంనకు అధ్యక్షత గంధ్రపు శీనయ్య మాస్టర్ వహించిగా. పెద్దలు పెనుమాక విజయరత్నం దాసరి ఫ్రాన్సిస్ రాజు పెనుమచ్చ మధు. దళిత జే ఎ సీ చైర్మన్ జక్కుల ఆనంద్ బాబు, కొల్లూరి లలిత రాజు, కొడమంచిలి చంద్రశేఖర్, బీడెల్లి మరియకుమార్,మట్ట జయప్రకాశ్, కొడాలి యోహాను, కొడాలి సుదీర్ శామ్యూల్ జోన్స్, జూనపూడి గణేష్ సోమేశ్వరరావు. చుక్కా జయంత్ పి.సుధాకర్ గంధ్రపు జీవన్ కుమార్ జుజ్జవరపు అనిల్ కుమార్ దేవపాల్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# రైతన్నను రారాజుగా చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం



**పామర్రు ఆగస్టు 2 మేజర్ న్యూస్ :** ఆరుగాలం శ్రమించే రైతన్నను రారాజుగా చేయాలనే లక్ష్యంతో తమ కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని పామర్రు శాసన సభ్యులు వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. ఎండనక, వాననక రేయింబవళ్లు కష్టించి పని చేయడం ద్వారా ఆహార ఉత్పత్తులను పండిస్తున్న రైతుల అభ్యున్నతికి అవసరమైన ఏర్పాట్లు చేసేందుకు తమ ప్రభుత్వం అవసరమైన చర్యలను తీసుకుంటోందన్నారు. ప్రధానమంత్రి కిసాన్ యోజన, అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు మొదటి విడత నిధులను విడుదల చేసే కార్యక్రమంలో భాగంగా పామర్రు లోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల కాలంలో సాగునీటి కాలువలు, మురుగు నీటి కాలువలను పూర్తిగా వదిలివేయడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం వచ్చిన 12 నెలల కాలంలోనే సాగు నీటి సంఘాలను ఏర్పాటు చేసి రైతుల భాగస్వామ్యంతో అధికారులు, రైతులను అనుసంధానం చేసుకుంటూ కాలువలను అభివృద్ధి పరచడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం రైతు పక్షాన లేకుండా వారిని అవమానించినందుకే ఎన్నికల క్షేత్రంలో రైతులు తగిన గుణపాఠం చెప్పారని ఆయన పేర్కొన్నారు. గత ఐదు సంవత్సరాల కాలంలో రైతులు నిరాశ నిస్పృహలకు లోనయ్యారని తమ ప్రభుత్వం వచ్చిన ఏడాది కాలంలోనే సుమారు కోటి రూపాయలు విలువచేసే 287 వ్యవసాయ పరికరాలను 50 శాతం సబ్సిడీపై రైతులకు అందించడం జరిగిందన్నారు. గతంలో సమస్యలను మాట్లాడితే ఎక్కడ కేసులు పెడతారో అని భయంతో రైతులు ఉండేవారని, తమ పాలనలో రైతులు ధైర్యంగా ముందుకు వచ్చి సమస్యలను విన్నవిస్తున్నారని తాము కూడా ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. పాలకులు అంటే ప్రజలు ఎన్నుకున్న ప్రజా సేవకులని తాము కూడా అలాగే ప్రజలకు సేవ చేస్తూ పని చేస్తున్నామన్నారు. గత ఖరీఫ్ సీజన్లో ధాన్యం అమ్మిన రైతులకు గంటల వ్యవధిలోనే నగదును జమచేశామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుమార్ రాజా రైతులకు గుర్తు చేశారు. కాగా గత నాలుగు రోజులుగా స్థానిక మాజీ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ యూరియా కొరత అంటూ తహసిల్దార్ కార్యాలయాల వద్ద హడావుడి చేస్తున్నారని, కానీ ఆయన తహసిల్దార్ కార్యాలయంలో అన్నదాత సుఖీభవ పథకానికి దరఖాస్తు అందించేందుకు వచ్చారనే విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు. తన స్వలాభం కోసం పార్టీ నాయకులు, కార్యకర్తలను వెంటబెట్టుకొని తహసిల్దార్ కార్యాలయం వద్ద హడావుడి చేయడం మినహా పామర్రు నియోజకవర్గంలో యూరియా, ఇతర ఎరువులకు ఎటువంటి కొరత లేదన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కు కైలే అనిల్ కుమార్ కూడా అర్హుడేనని ఆయనకు కూడా తొలి విడతగా 7000 రూపాయలు ఆయన ఖాతాలో జమయ్యాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుమార్ రాజా పేర్కొన్నారు. తాను ఎప్పటికప్పుడు ఎరువుల విషయమై అధికారులతో చర్చిస్తూ ఎరువులను తీసుకువస్తున్నామన్నారు. కృష్ణా జిల్లాలోనే అత్యధికంగా మొవ్వ మండలంలో 1033 మెట్రిక్ టన్నుల యూరియా, డిఏపి దిగుమతి అయ్యాయని, రెండవ స్థానంలో పమిడిముక్కల మండలం ఉందన్నారు. ఆ విధంగా యూరియా, డిఏపి వంటి ఎరువులు ఇక్కడ దిగుమతి అవుతుంటే ఎరువులు లేవనడం విడ్డూరంగా ఉందన్నారు. అయితే కొంతమంది రైతులు మళ్లీ ఎరువులు వస్తాయో రావోనని ముందుగా నిల్వలు చేసుకోవడం వల్ల కొంత ఇబ్బంది ఎదురైన మాట వాస్తవమేనని దానిని సరిదిద్ది అందరికీ ఎరువులు అందేలా చూస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణా డెల్టా ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్, పామర్రు మార్కెట్ యార్డ్ చైర్మన్ జన్ను శోభన్ బాబు, పార్టీ సీనియర్ నాయకుడు గొట్టిపాటి లక్ష్మీదాసు, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి, పామర్రు, మొవ్వ వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు బి. స్వర్ణలత, సూరపనేని శ్యామల, ఐదు మండలాలకు చెందిన వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా పింగళి వెంకయ్య, బళ్ళారి రాఘవ జయంతి వేడుకలు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** స్వాతంత్ర్య సమరయోధుడు, భారతదేశ జాతీయ పతాక రూపకర్త స్వర్గీయ శ్రీ పింగళి వెంకయ్య జయంతి, నాటకరంగ ప్రముఖుడు, రంగమార్తాండ స్వర్గీయ బళ్ళారి రాఘవ జయంతి ఉత్సవాలను శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావు పోలీసు అధికారులు, సిబ్బందితో ఘనంగా నిర్వహించారు. ఎస్పీ అడిషనల్ ఎస్పీ అడ్మిన్ వి.వి.నాయుడు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎస్పీ ఆర్ గంగాధరరావు మాట్లాడుతూ భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచ దేశాలకు తెలియజేసేలా, జాతి గౌరవం ప్రతిబింబించేలా నేడు రెపరెపలాడుతూ ఎగురుతున్న జాతీయ జెండాను ఆవిష్కరించింది మన జిల్లా వాస్తవ్యులు కావడం మన జిల్లాకే గర్వకారణమని,త్రివర్ణ ప్రతాకం ఎగిరే వరకు స్మరించుకోదగిన ధన్యజీవి పింగళి వెంకయ్య, నిరాడంబరమైన, నిస్వార్థమైన జీవితం గడిపిన మహా మనిషి వెంకయ్య బహుభాషా కోవిదుడిగా, సైనికుడిగా, వ్యవసాయ, ఖనిజ పరిశోధకుడిగా అనేక రంగాల్లో తనదైన ముద్రవేశారు. తెలుగు నాటక రంగ ప్రముఖులు బళ్లారి రాఘవ యొక్క బహుముఖ ప్రజ్ఞాశాలి తత్వం గూర్చి తెలియజేస్తూ మహనీయుల సేవలను ఎప్పటికీ మరువకూడదని తెలిపారు. వారు మనలో నింపిన స్ఫూర్తిని అనునిత్యం స్మరించుకుంటూ ఆదర్శవంతమైన జీవితం జీవించాలని తెలిపారు.

## పింగళి, బళ్ళారి సేవలు స్మరించుకోవడం మన బాధ్యత



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** స్వాతంత్ర సమరయోధులు పింగళి వెంకయ్య, రంగస్థల నటులు బళ్ళారి రాఘవ చేసిన సేవలు స్మరించుకోవడం మన బాధ్యత అని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ పేర్కొన్నారు. శనివారం ఉదయం నగరంలోని కలెక్టరేట్ మీకోసం సమావేశ మందిరంలో జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య, ప్రముఖ రంగస్థల నటులు బళ్లారి రాఘవ జయంతి సందర్భంగా వారి చిత్రపటాలకు జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ, రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, డిఆర్ఓ కే చంద్రశేఖర రావు, మచిలీ పట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచె నాని పూలమా లలు, పుష్పాలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి కలెక్టర్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసిన పింగళి వెంకయ్య జాతికి ఒక పతాకం ఉండాలని గుర్తించి జాతీయ పతాకం రూపొందించిన మహనీయులన్నారు. ఆయన జిల్లా వాసి కావడం మనందరికీ గర్వకారణం అన్నారు. రంగస్థలం నటులు బళ్లారి రాఘవ నాటక రంగ పురోగతికి విశేష సేవలు అందించారన్నారు. వారి జయంతి సందర్భంగా స్మరించుకోవడం మన బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గోపు సత్యనారాయణ, మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, వ్యవసాయ శాఖ ఏడి మణిధర్ పలువురు రైతులు పాల్గొన్నారు.



## కానిస్టేబుల్ ఫలితాల్లో జిల్లాలో కోడూరు కుర్రోడికి మూడో ర్యాంకు

**కోడూరు మేజర్ న్యూస్:** నిన్న విడుదలైన కానిస్టేబుల్ ఫలితాల్లో కోడూరు మండలం జరుగువానిపాలెంకి చెందిన ఆంజనేయులు, జిల్లాలో మూడో ర్యాంకు సాధించాడు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఆంజనేయులు పలువురు గ్రామస్తులు ప్రజాప్రతినిధులు అభినందించారు. మారుమూల గ్రామానికి చెందిన యువకుడు జిల్లా స్థాయిలో మూడో ర్యాంకు సాధించడం గ్రామస్తులు అర్శ వ్యక్తం చేస్తున్నారు.

# రాష్ట్రంలోని 46.86 లక్షల మందికి అన్నదాత సుఖీభవ



**గన్నవరం, ఆగస్టు 2, మేజర్ న్యూస్ :** రైతులకు చేయూతనిచ్చేందుకు తమ కూటమి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన 46.86 లక్షల మంది రైతులకు అన్నదాత సుఖీభవ పథకాన్ని అందిస్తున్నట్లు ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. శుక్రవారం విజయవాడ రూరల్ మండలం నున్న గ్రామంలో జరిగిన కార్యక్రమంలో గన్నవరం నియోజకవర్గ రైతులకు అన్నదాత సుఖీభవ పథకం నిధులను యార్లగడ్డ విడుదల చేశారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల అమలులో భాగంగా కేంద్ర ప్రభుత్వ సహకారంతో అన్నదాత సుఖీభవ–పీఎం కిసాన్ పథకాన్ని శుక్రవారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తున్నట్లు వివరించారు. ఈ పథకం కింద రైతులకు రూ. 3,174.43 కోట్ల నిధులు శుక్రవారం రాష్ట్రంలోని రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు చెప్పారు. ఈ పథకం ద్వారా ప్రతి ఏటా మూడు విడతల్లో ఒక్కో రైతుకు రూ.20 వేలు ఆర్థిక సాయంగా అందిస్తున్నట్లు తెలిపారు. తొలి రెండు విడతల్లో రూ. 2వేలు చొప్పున, మూడవ విడతలో రూ. 6 వేలు రైతుల ఖాతాలో జమ చేస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రం లోటు బడ్జెట్ లో ఉన్నప్పటికీ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృత నిశ్చయంతో ఉన్నారని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా ఈనెల రెండో వారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తామన్నారు. రైతులను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోను కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు యార్లగడ్డ చెప్పారు. రైతుల వద్ద నుంచి ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లో ధాన్యం డబ్బును రైతు ఖాతాలో జమ చేసిన సంగతి ఈ సందర్భంగా యార్లగడ్డ గుర్తు చేశారు. గత ప్రభుత్వంలో ధాన్యం సొమ్ము సకాలంలో ఇవ్వకపోవటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని తమ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే డబ్బు చెల్లించినట్లు వివరించారు. గన్నవరం నియోజకవర్గంలో సాగునీటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు యార్లగడ్డ వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గొడ్డలి చిన్న రామారావు, గుజ్జర్లపూడి బాబూరావు, గుడవల్లి నరసయ్య, ఆళ్ల గోపాలకృష్ణ, గ్రామ పార్టీ అధ్యక్షుడు కలకోటి శ్రీనివాసరెడ్డి, గంప శ్రీనివాస యాదవ్, పొలారెడ్డి శ్రీనివాస రెడ్డి, మాదు శివరాంప్రసాద్, యర్నారెడ్డి కోటిరెడ్డి, బొకినాలా తిరుపతిరావు, తాగారం కిరణ్, నెక్కటి శ్రీదేవి, గండికోట సీతయ్య, బెజవాడ రామకృష్ణ, పరుచూరి నరేష్, పోతురాజు, కొండేటి వెంకటరత్నం, పట్టపు చంటి, జనసేన నాయకులు మంద యుగంధర్, పామర్తి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## దిగువ ఆయకట్టుకు సాగునీరు అందే వరకు విశ్రమించేది లేదు



**పెడన మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలో సాగునీటి కొరత ను అధిగమించేందుకు గుడ్లవల్లేరు లాకుల వద్ద నీటి ప్రవాహాన్ని పరిశీలించటం జరిగిందని అక్కడ తగినంత నీటి ప్రవాహం లేకపోవడం వల్ల నియోజకవర్గంలో శివారు మండలాలైన దిగువాయ కట్టకు సాగునీరు అందడం లేదని దీంతో భారీ నీటిపారుదల శాఖామంత్రితో సంప్రదించామని నియోజకవర్గ శాసనసభ్యులు కాకి కృష్ణ ప్రసాద్ తెలిపారు. నీ మేరకు శుక్రవారం గుడ్లవల్లేరు లోని లాకులను సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దిగువ మండలాలైన కృత్తివెన్ను బంటుమిల్లి ఆయకట్టుకు సాగునీరు వెళ్ళవలసి ఉండటం వల్ల సాగునీటి కోసం రైతులు ఆందోళన వ్యక్తం చేయడంతో ఈ పరిస్థితిలో నీటిని అందించేందుకు ఆకల వద్ద ఉన్న నీటిని పరిశీలించామని వెంటనే మంత్రిని సంప్రదించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు సెలపాటి ప్రసాదు ప్రధాన కార్యదర్శి సీరం ప్రసాదు, పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## అన్నదాత సుఖీభవ పథకం పై రైతుల సంతోషం



**నందిగామ, ఆగస్టు 2, మేజర్ న్యూస్:** కోనాయిపాలెం గ్రామంలో అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ 2025 టు 2026 నిధులు రైతులు వారి ఎకౌంట్లో జమ చేయడం జరిగింది రైతులు శుభ తరుణంలో రైతులం దరూ పండగ వాతావరణం లో ఉన్నారు. రైతుల తరపున రెండు సంవత్సరాల చిన్నారి షేక్ నోమన్ చంద్రబాబుకు ధాన్యంతో పాలాభిషేకం చేశారు. రాష్ట్రం ఆర్థిక పరిస్థితుల్లో ఉన్న సరే పేదవాళ్లకు పెన్షన్లు రైతులకు అన్నదాత సుఖీభవ దీపం పథకం రేపు ఆగస్టు 15న జిల్లాలో ఎక్కడకు ప్రయాణం చేయాలన్నా ఉచిత బస్సు ప్రయాణం వంటి సంక్షేమ పథకాలను రాష్ట్ర భవిష్యత్తు అభివృద్ధి కోసం పోరాడే యోధుడు నవ్యాంధ్ర నిర్మాత మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ధాన్యంతో గ్రామ నాయకులు మాజీ జడ్పిటిసి సభ్యులు, వాసిరెడ్డి ప్రసాద్,ఎంపీటీసీ సభ్యులు గుత్తికొండ రాంబాబు ధాన్యంతో అభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గయా వీరందకు తంగిరాల సౌమ్య శుభాకాంక్షలు




**నందిగామ, ఆగస్టు 2, మేజర్ న్యూస్:** పట్టణంలోని గవర్నమెంట్ డివిఆర్ ఏరియా హాస్పిటల్ లో శనివారం కోయ రాం బ్రహ్మం చౌదరి మనమ రాలి పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు. వేడుకకు మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి, హాస్పటల్ కమిటీ చైర్మన్ వేపూరి నాగేశ్వరరావు, కూటమినేతలతో కలిసి హాజరైన ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఈ మేరకు చిరంజీవి గయా వీరింద కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం 200 మందికి అన్న వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కొండూరి వెంకటరమణ, వివిధ హోదాలో ఉన్న టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పింగళి వెంకయ్యకు ఘన నివాళులు



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** జాతీయ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్యకు చల్లపల్లిలో ప్రజాప్రతినిధులు, కూటమి నేతలు ఘన నివాళులు అర్పించారు. స్థానిక జడ్పీహైస్కూల్ ప్రాంగణంలోని వెంకయ్య విగ్రహానికి చల్లపల్లి సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, ఎంపీపీ కోట విజయరాధిక, వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు, ఎంపీటీసీ పైడి పాముల స్వప్న పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బహుముఖ ప్రజ్ఞాశీలి పింగళి వెంకయ్య స్వగ్రామం యార్లగడ్డ కావటం చల్లపల్లి మండల ప్రజలు చేసుకున్న అదృష్టమనీ, ఈప్రాంత వాసులకు ఎంతో గర్వకారణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి పివి. మాధవేంద్రరావు, శానిటరీ ఇన్స్పెక్టర్ సూర్యప్రసాద్, కూటమి నేతలు షేక్ నబీఘోరి, రావి చిట్టి, బొందలపాటి వీరబాబు, మోర్ల శివ, రావి రాజు, బి. కనకదుర్గ, నజనారా, అమీర్ జానీ, పఠాన్ జిలానీ తదితరులు పాల్గొన్నారు. తెలుత గ్రామ పంచాయతీ కార్యాలయంలో పింగళి వెంకయ్య చిత్రపటానికి సర్పంచ్, ఈవోలు నివాళులు అర్పించగా, కార్యాలయ సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్న కూటమి ప్రభుత్వం



**నందిగామ, ఆగస్టు 2,మేజర్ న్యూస్ :** రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశానుసారం అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో భాగంగా శనివారం నాడు శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య పిలుపుమేరకు చందర్లపాడు మండలం తుర్లపాడు గ్రామంలో అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో భాగంగా చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా గ్రామ పార్టీ నాయకులతో కలిసి సీనియర్ నాయకులు దాసరి ఏసుప్రభు ప్రజలతో మమేకమై, తెలుగుదేశం పార్టీ ప్రజల సంక్షేమం కోసం, ముఖ్యంగా రైతులు, మహిళలు, యువత, వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. "సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలను అందించడంతో పాటు, పాలనలో జవాబుదారీతనం, పారదర్శకతను నిర్ధారించడమే కూటమి లక్ష్యం," అని ఆయన అన్నారు.కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలపై ప్రతి ఇంటిలోకి వెళ్లి గడపగడపకూ చంద్రబాబు నాయుడు సంకల్పాన్ని చాటి చెప్పారు. గత ఐదేళ్లలో వైసీపీ హయాంలో జరిగిన నష్టంతో పాటు ఏడాది కాలంలోనూ ప్రజలుమెచ్చిన పాలన అందించామని గణాంకాలతో వివరించారు.అత్యధిక కుటుంబాలకు మేలు చేకూర్చేలా తల్లికి వందనం కింద గతంలో ఒక్కరికే రూ.15 వేలు చెల్లిస్తే, ఇప్పుడు ఇద్దరికి మించి పిల్లలున్న వారందరికి రూ.30 నుంచి 60వేల వరకు తల్లి ఖాతాలో జమ చేసిన విషయానికి గడపగడపకు వెళ్లి వివరించారు. పేదల కోసం అన్నక్యాంటీన్లను ప్రారంభిం చడం, ఆగస్టు 15 నుంచి మహిళలందరికి ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్న విషయాన్ని ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పూర్తిస్థాయిలో యూరియా, డీఏపీ సరఫరా చేయాలి



**చల్లపల్లి,మేజర్ న్యూస్ :** రైతులకు పూర్తిస్థాయిలో యూరియా, డీఏపీ సరఫరా చేయాలని మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు డిమాండ్ చేశారు. మండల పరిధిలోని పురిటిగడ్డ సొసైటీని శనివారం ఆయన సందర్శించి యూరియా, డీఏపీ నిల్వలు, పంపిణీ గురించి విచారించారు. స్టాకు తక్కువగా ఉండటం వల్ల ఎకరాకు అరబస్తా చొప్పున యూరియాను రైతులకు పంపిణీ చేస్తున్నట్లు కార్యదర్శి నాగేశ్వరరావు తెలిపారు. సోమ, మంగళవారాల్లో మరోసారి లోడు వస్తుందని రాగానే అందరికీ ఇస్తామన్నారు. నాట్లు ఒకేసారి వేస్తుండటంతో కొరత వచ్చినట్లు తెలి పారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సింహాద్రి మాట్లాడుతూ, ఎకరానికి బస్తా చొప్పున యూరియా అవసరం అవుతుందనీ, విడతల వారీగా నాట్లు వేయాలని రైతులకు చెప్పగలమా అని ప్రశ్నించారు. రైతులకు కొరతలేకుండా పూర్తిస్థాయిలో ఎరువులు సరఫరా చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు. అవనిగడ్డ నియోజకవర్గంలో దాదాపుగా అన్ని సొసైటీల్లో ఇదే పరిస్థితి నెలకొందని ఆగ్రహం వ్యక్తంచేశారు. సీజన్ ప్రారంభంలోనే ప్రభుత్వం రైతాంగానికి సరిపడా ఎరువులు సరఫరా చేయలేకపోవటం వల్ల ఆరంభంలోనే రైతులు ఇబ్బందులు పడాల్సివస్తోందన్నారు. ప్రభుత్వతీరు మారకుంటే రైతు ఉద్యమం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ జడ్పీటీసీ చింతలపూడి లక్ష్మీనారాయణ, నడకుదురు సర్పంచ్ గొరిపర్తి సురేష్, ఎంపీటీసీ మోపిదేవి ద్వారకానాథ్, నేతలు పరుచూరి వెంకటేశ్వరరావు, వెనిగళ్ల తారక జగదీష్, గొరిపర్తి రమేష్, రైతు నాయకులు, రైతులు పాల్గొన్నారు. అనం తరం సొసైటీ కార్యదర్శికి వినతిపత్రం అందచేశారు.



## జనసేన నేత సామినేని పుట్టినరోజు వేడుకలు



**నందిగామ, ఆగస్టు 2, మేజర్ న్యూస్:** జనసేన నాయకులు యర్రబడి సురేష్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను పుట్టినరోజు శనివారం వేడుకలు నందిగామలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా జనసేన నాయకులు యర్రబడి సురేష్ ఆధ్వర్యంలో నందిగామ ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీలకు బాలింతలకు రోగులకు రొట్టె, పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ మా నాయకుడు సామినేని ఉదయభాను పేరుతో ప్రత్యేక పూజలు నిర్వహించామని, శనివారం ఉదయం 9 శివాలయాల్లో ఒకే సమయంలో అభిషేకాలు చేశామని తెలిపారు. అలుపెరుగని ప్రజాసేవకుడు సామినేని ఉదయభాను కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం గాంధీ సెంటర్లో లీగల్ సెల్ న్యాయవాది లక్ష్మీకాంత్ ఆధ్వర్యంలో గాంధీ సెంటర్లో కేక్ కట్ చేసి సామినేని భానుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ మిఠాయిలు పంచి పెట్టారు.ఈ కార్యక్రమంలో రోజా రమణి, వెంకట్రావు, పురుషోత్తం, కొమ్మా నరేష్, భాస్కర్ రావు న్యాయవాది బొమ్మిశెట్టి ఫణి కుమార్, తాడేపల్లి కాంతారావు, సురేష్ జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ-రైతుల భూముల సరిహద్దులు రీ సర్వే



**నాగాయలంక ఆగస్టు 2 మేజర్ న్యూస్:** నాగాయలంక మండలం టి. కొత్తపాలెం గ్రామపంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో గ్రామసభకు మండల రెవెన్యూ అధికారి సిహెచ్ వీరాంజనేయులు, గ్రామ పంచాయతీ సర్పంచి బండ్రెడ్డి శివపార్వతి, జనసేన నాయకులు బండ్రెడ్డి హరి ఇతర రెవిన్యూ గ్రామపంచాయతీ అధికారులు పాల్గొనుట జరిగినది. గ్రామ సభలో టీ కొత్తపాలెం గ్రామానికి సంబంధించిన రిజిస్టర్ డాక్యుమెంట్లు పాస్ బుక్స్ తీసుకొని వచ్చి గ్రామ సభలో ఉన్న జిల్లా జాయింట్ కలెక్టర్ వారిచే ఆమోదించబడిన డ్రాప్టు ఆర్. వో.ఆర్‌లో వారి యొక్క పేర్లు విస్తీర్ణమును సరిగా నమోదు చేసినారా లేదా అని పరిశీలించుకొనినారు. టీ. కొత్తపాలెం గ్రామపంచాయతీలో రీసర్వే అవగాహన గ్రామసభ తో మొదలు పెట్టి గ్రామ సరిహద్దులు,ప్రభుత్వ భూముల సరిహద్దులు, గుర్తించి రైతు వారి యొక్క భూములపై అధునాత పరికరాలతో(రోవర్స్) గ్రౌండ్ వాలిడేషన్ ప్రక్రియ పూర్తి చేసుకొని,రైతుల యొక్క సమ్మతితో వారి యొక్క భూమి వివరాలు ఆన్లైన్ పద్ధతిలో డేటా ఎంట్రీ చేసి, జిల్లా జాయింట్ కలెక్టర్ వారి ద్వారా డ్రాఫ్ట్-ఆర్ వో ఆర్ లోని ఆమోదించడమైన జిల్లా సర్వే అధికారులు వారు టి. కొత్తపాలెం గ్రామ సర్వే %ఖాూాదీ% యాక్ట్ 1923 ప్రకారము సెక్షన్ 13 ద్వారా నోటిఫికేషన్ జారీ చేసి యున్నారు తద్వారా టీ. కొత్తపాలెం గ్రామం సర్వే పూర్తి అయినది. ఈ సభ ద్వారా రీ సర్వే డిప్యూటీ తాసిల్దార్ వారు డ్రాఫ్ట్ ఆర్వోఆర్ లోని భూమి వివరాలు చదివి వినిపించగా, రైతులు తమ సంతృప్తిని వ్యక్తం చేశారు.వారికి ఉన్న సందేహాలను అడగగా మండల తహసిల్దార్ నాగాయలంక వారు వారి సందేహాలను నివృత్తి చేసినారు.

## గుడ్లవల్లేరు రోడ్ల ఆక్రమణలపై సర్వే ప్రారంభం



**గుడ్లవల్లేరు ఆగస్టు 02 మేజర్ న్యూస్ :** గుడ్లవల్లేరు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో గ్రామంలోని మెయిన్ రోడ్డు, సంత రోడ్డు, వార్పు రోడ్డుల సర్వేను శనివారం ప్రారంభించారు. సదరు రోడ్ల మార్జిన్లను భారీగా ఆక్రమణచేస్తూ తాత్కాలిక షెడ్లతోపాటు, షాపింగ్ కాంప్లెక్సులు నిర్మిస్తుండడంపై గ్రామస్తులనుండి అనేక విమర్శలు, ఫిర్యాదులు వ్యక్తమయ్యాయి. ఫిర్యాదులపై స్పందించిన మండల అధికారులు సర్వేకు ఆదేశించారు. దీంతో పంచాయతీ కార్యదర్శి ఎజెఎల్ నరసింహారావు సమక్షంలో మండల సర్వేయరు పర్వీన్ సుల్తానా, సర్వే సిబ్బంది శనివారం సంతరోడ్డు సర్వే నిర్వహించి మార్కింగ్ చేసారు. ఈ సందర్భంగా సంతరోడ్డు సర్వే పూర్తయిందని, సోమవారం మెయిన్ రోడ్డు, వార్పురోడ్డుల సర్వే నిర్వహించి, ఆక్రమణల తొలగింపునకు నోటీసులు జారీచేస్తామని కార్యదర్శి నరసింహారావు తెలిపారు. ఎస్ఐ సత్యనారాయణ, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ అధ్యక్షునిగా ముమ్మనేని నాని



**చల్లపల్లి, మేజర్ న్యూస్:** లయన్స్ క్లబ్ ఆఫ్ చల్లపల్లి విజార్కే నగర్ నూతన అధ్యక్షునిగా చల్లపల్లి ఉపసర్పంచ్ ముమ్మనేని నాని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యదర్శిగా వరదా హరిగోపాల్, కోశాధికారిగా నర్రా సాయిబాబు ఎన్నికయ్యారు. వీరితోపాటు ఉపాధ్యక్షులుగా ఏఎల్ఆర్ కె ప్రసాద్, పరిసి జలంధర్ కుమార్, సహాయ కార్యదర్శిగా ఉప్పల సాంబశివరావు, మెంబర్షిప్ చైర్పర్సన్గా కొల్లిపర మధు, ఎల్సిఐఎఫ్ కోఆర్డినేటర్గా రాయపాటి రాధాకృష్ణ, అనుబంధ విభాగాల చైర్పర్సన్లుగా కంఠంనేని సుధాకరరావు, అరజా నాగశ్రీనివాసరావు, వేమూరి మురళీకృష్ణలు ఎన్నికయ్యారు. వీరితోపాటు ఏడుగురు సీనియర్లు బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లుగా వ్యవహరించనున్నారు. నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారోత్సవం ఆదివారం రాత్రి చల్లపల్లి శారదా గ్రాండియర్ ఫంక్షన్ హాలులో నిర్వహించనున్నారు. ము ఖ్యఅతిథిగా వివిపిఎస్.ఆంజనేయులు, పాస్ట్ మల్టిపుల్ కౌన్సిల్ చైర్పర్సన్ దామెర్ల శ్రీశాంతి, ఫస్ట్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఎన్వివిఎస్విప్రసాద్, సెకండ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ సిహెచ్.శ్రీనివాసరెడ్డిలతోపాటు లయన్స్ డిస్ట్రిక్ట్ 316డి కి చెందిన ప్రము కులు హాజరుకానున్నట్లు చల్లపల్లి లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు రాయపాటి రాధాకృష్ణ, కస్తూరి ప్రసాద్లు ప్రతినిధులు తెలిపారు.

# సంతూర్ రాయల్ తాజా టీవీ యాడ్లో మీనాక్షి చౌదరి

**ట్రిపుల్ శాండల్ కేర్ శక్తిని ప్రతిబింబిస్తూ..**




**గుంటూరు, ఆగస్టు 2, మేజర్ న్యూస్ :** సంతూర్ రాయల్ విప్రో వినియోగదారుల సంరక్షణ, కాంతి అనేది ఒక ప్రీమియం సంతూర్ పోర్ట్ఫోలియో కిందకి వస్తుంది. అది కొత్త ట్రిపుల్ సాండిల్ ప్యాక్ ని పరిచయం చేస్తూ దాని చర్మ సంరక్షణ రేంజ్ ని విస్తరించింది. ఈ లాంచ్ ని మీనాక్షి చౌదరీ అనే నటి టీవీ కమర్షియల్ ద్వారా మద్దతుగా కనిపిస్తుంది. ఈ కొత్త ఆఫర్ మూడు ఉత్పత్తులు అయిన సోప్, స్యాండిల్ వుడ్ ఫేస్ ప్యాక్, సాండిల్ ఫేస్ కరీం ని ఒక దెగ్గరకి చేరుస్తుంది, మూడు దశల చర్మ సంరక్షణలో భాగంగా మెరుగైన పనితీరుని అందిస్తూ చర్మ సౌందర్యాన్ని పెంచుతూ నల్ల మచ్చలను తగ్గిస్తుంది. ఎం ఎస్ పరిశోధన క్లినిక్ నిర్వహించిన క్లినికల్ అధ్యయనం ప్రకారం ఒక వారం రోజుల వాడుక తరువాత మెరుగైన మెరుగుదల చూశామని అని రెజిమెన్ వివరించారు. టాన్ తగ్గడం మాత్రమే కాకుండా నాలుగో వారంలో నల్ల మచ్చలు కుడా తగ్గి మంచి కాంతిని గమనించారు. ఈ ఫార్ములా ని డెర్మటాలజీ ప్రకారం టెస్ట్ చేశారు. ఇది అన్ని రకాల చర్మాల వారికి సరిపోతుంది. ఇప్పటి యువ వినియోగదారులు వారి చర్మ సంరక్షణ గురించి ఎక్కువగా పట్టించుకోవడం లేదుబీ వారు ఈ బిజీ జీవితానికి సరిపోయే ఎలాంటి ఇబ్బంది లేని మెరుగైన పరిష్కారాలను అన్వేషిస్తున్నారు. కొత్త ట్రిపుల్ స్యాండిల్ ప్యాక్ అనేది పెరుగుతున్న వినియోగదారుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని డిజైన్ చేసారు. పూర్తిగా స్యాండిల్ వుడ్ తో తాయారు చేసిన నమూనా అనేది సాన్డిల్ వుడ్ సీరం ని కలిగి ఉంటుంది, పూర్తీ రొటీన్ యొక్క ప్యాక్ ఇక్కడ సౌకర్యవంతంగా మనకి దొరుకుతుంది. మేము పెరుగుతున్న అవసరాలకు తగ్గట్టు చర్మం గురించి ఎక్కువ జాగ్రత్త తీసుకోవాలి అనుకునే వినియోగదారులను చేరుకోవాలి అనుకుంటున్నాం." అని విప్రో వినియోగదారుల సంరక్షకులు, లైటెనింగ్ మార్కెటింగ్ యొక్క సీనియర్ వైస్ ప్రెసిడెంట్ అయిన ఎస్ ప్రసన్న రాయ్ లాంచ్ గురించి మాట్లాడుతూ అన్నారు. టిల్ట్ బ్రాండ్ సొల్యూషన్స్ అభివృద్ధి చేసిన ఈ టీవీ వాణిజ్య ప్రకటన ఆశ్చర్యకరమైన మలుపు తీసుకుని, ప్రేక్షకులకు ప్రముఖుల జీవితాల్లోకి ఒక స్నీక్-పీక్ ఇస్తుంది. ఒక సినిమా షూటింగ్ వెనుక, మీనాక్షి చౌదరి తన చర్మ సంరక్షణ దినచర్యను – సంతూర్ రాయల్ శాండల్ సబ్బు, ఫేస్ ప్యాక్ – తెరపై, జీవితంలో తన రోజువారీ ప్రకాశానికి కారణమని వెల్లడించడానికి ప్రేక్షకులతో నేరుగా సంభాషణ చేస్తుంది. ఈ కథనం ద్వారా, మీనాక్షి టాలీవుడ్‌లో ప్రధాన నటిగా వచ్చే గ్లామర్ ద్వారా దాగి ఉన్న ఒక అందమైన అమ్మాయిని కూడా వెల్లడిస్తుంది. "అందాల వర్గం అభివృద్ధి చెందుతోంది,, సంతూర్ రాయల్ శాండల్ సోప్ ం సీరం నిజంగా ప్రత్యేకమైన ప్రతిపాదనను అందిస్తుంది. అది నమ్మకం, సంప్రదాయంలో పాతుకుపోయిన ప్రకాశాన్ని పెంచే ఫార్ములా. ఈ చిత్రాన్ని ప్రత్యేకంగా చేసేది అంతర్దృష్టి. ఆమె స్టార్ కావడానికి ముందు, మీనాక్షి కేవలం ఒక చిన్న అమ్మాయి, చాలా మంది ఇతరుల మాదిరిగానే అభిమాని. ఆరాధన నుండి ఆకాంక్ష వరకు ఆ ప్రయాణం భారతదేశంలోని ప్రతి అమ్మాయితో సంబంధం కలిగి ఉంటుంది. ఇది ప్రామాణికమైనది, భావోద్వేగమైనది, మా ప్రేక్షకులతో లోతుగా ప్రతిధ్వనిస్తుంది. " అని టిల్ట్ బ్రాండ్ సొల్యూషన్స్ యొక్క సి సి ఓ ఆదర్శ్ అటల్ జోడించారు. చందనం చర్మం మాడకుండా ఉంచడానికి సహాయపడుతుంది, అది చర్మానికి కాంతి ని ఇస్తుంది. "సంతూర్ రాయల్ సాన్డిల్ సోప్, ఫేస్ సీరం వలన ఒక్క వారం లోనే చర్మం యొక్క కాంతి మెరుగుపడుతుంది అని గుర్తించారు. అలాగే నాలుగు వారాలు పాటు వాడితే మరింత ఎక్కువ మార్పులు కనిపిస్తాయి అని సూచించారు." అని విప్రో వినియోగదారుల సంరక్షణ, లైటెనింగ్ యొక్క ఆర్ & డి హెడ్ అయిన వీరేంద్ర ఆర్ త్రిపాటి అన్నారు. సంతూర్ సాన్డిల్ ట్రిపుల్ సాన్డిల్ ప్యాక్ ఇప్పుడు అన్ని రీటైల్, ఈ కామర్స్ వేదికలలో ప్రపంచం అంతటా అందుబాటులో ఉంటుంది.

## బల్లిపర్రులో నూతన పింఛన్లు అందించిన సర్పంచ్



**పామర్రు ఆగస్టు 2 మేజర్ న్యూస్:** మండల పరిధిలోని బల్లిపర్రు గ్రామపంచాయతీలో నూతనంగా ఐదు పింఛన్లు మంజూరు కాగా లబ్ధిదారులకు గ్రామ సర్పంచి నిమ్మగడ్డ సుధాకర్, ఎంపిటిసి సభ్యురాలు కాకొల్లు రాజ్యలక్ష్మి తదితరులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు తమ్మారెడ్డి సంజీవరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు కలపాల సుధాకర్, గ్రామ పార్టీ సెక్రటరీ వేదాంతం గోపాలకృష్ణ, కలపాల పండు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం



**గన్నవరం, ఆగస్టు 2, మేజర్ న్యూస్ :** గన్నవరం పోలీస్ స్టేషన్ సీఐ ట్రాఫిక్ పెద్దిరాజు ఆధ్వర్యంలో రవీంద్ర భారతి స్కూల్, గన్నవరంలో విద్యార్థులకు ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులకు రోడ్డుపై నడవడం, సురక్షితమైన దారులు ఎంచుకోవడం, ట్రాఫిక్ సంకేతాల ప్రాముఖ్యత, హెల్మెట్ ధరించాల్సిన అవసరం తదితర అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ట్రాఫిక్ సీఐ విద్యార్థులతో చర్చిస్తూ ప్రయాణ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు పాటించాల్సిన నియమాలు వివరించారు. ఈ కార్యక్రమానికి స్కూల్ టీచర్లు, విద్యార్థులు, ట్రాఫిక్ సిబ్బంది హాజరయ్యారు.

## పింగళి వెంకయ్య 149వ జయంతి వేడుకలు



**జగ్గయ్యపేట,అక్టోబర్ 2, మేజర్ న్యూస్ :** మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల గండ్రాయి మెయిన్‌లో శనివారం పింగళి వెంకయ్య 149వ జయంతిని ఘనంగా నిర్వహించటమైనది. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయుడు నేలవల్లి.రమేష్ బాబు మాట్లాడుతూ వెంకయ్య కృష్ణా జిల్లా భట్లపెనుమర్రు గ్రామంలో 1876 ఆగష్టు2వ.తారీఖున జన్మించారని ఆయన గొప్ప దేశభక్తుడని మన.దేశానికి ఒక ప్రత్యేక పతాకం ఉండాలని భావించి 1921 లో గాంధీ స్పూర్తితో మూడు రంగుల పతాకాన్ని (కాషాయం పైన,మధ్యలో తెలుపు క్రింద ఆకుపచ్చ)రూపొందించారని అదే తర్వాత భారతజాతీయ పతాకంగా రూపొందని వివరించారు. ఉపాధ్యాయులు సుబ్బారావు, దేవదానం, పద్మావతమ్మ,, ఆయా వెంకట్రావమ్మ విద్యార్థులు పాల్గొన్నారు..

## రైతు కళ్లలో ఆనందమే ప్రభుత్వ లక్ష్యం

**జగ్గయ్యపేట, ఆగస్టు 2, మేజర్ న్యూస్ :** అన్న ఆత్మవాక్యంతో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 2, 2025న ప్రారంభించిన "అన్నదాత సుఖీభవ – ప్రధానమంత్రి కిసాన్ – 5" పథకం జగ్గయ్యపేటలో ఘనంగా శనివారం ప్రారంభమైంది.జగ్గయ్యపేట అగ్రికల్చర్ మార్కెట్ యార్డులో జరిగిన ప్రారంభ కార్యక్రమంలో, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం.రఘురాం, శాసన సభ్యులు శ్రీ రామ్ రాజగోపాల్ తాతయ్య, ముఖ్య అతిథులుగా పాల్గొని పథకాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా పెద్దలు మాట్లాడుతూ ఈ పథకం ద్వారా రైతులకు రూ.20,000ల ఆర్థిక మద్దతు అందించబడుతుంది, ఇందులో కేంద్ర ప్రభుత్వం ద్వారా రూ.6,000ల (ప్రధానమంత్రి కిసాన్ పథకం), రాష్ట్ర ప్రభుత్వం ద్వారా రూ.14,000ల మంజూరవుతుంది. ఈ మొత్తం రెండు దశల్లో మంజూరవుతుంది ఎ మొదటి విడతగా రూ. 5,000ల, రెండవ విడతగా రూ.2,000లు రైతుల ఖాతాలో జమ చేయబడతాయి. జగ్గయ్యపేట నియోజకవర్గంలో రైతుల ఖాతాల్లో రూ. 17కోట్ల 4 లక్షలతో నేరుగా జమ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు రంగాపురం రాఘవేంద్ర,ముల్లంగి రామకృష్ణారెడి, కట్టా నరసింహారావు, కొటారూ సత్యనారాయణ ప్రసాద్, కానూరు కిషోర్,ధూళిపాల లక్ష్మణరావు, యానాల గోపీచంద్, కన్నెబోయిన రామలక్ష్మి, అమ్మనబోయిన రాణి, గింజపల్లి రమేష్, జొన్నలగడ్డ రాధాకృష్ణ మూర్తి,గాలం కృష్ణ,మన్నే నారాయణ రావు, గింజుపల్లి వెంకట్రావు, బీజేపీ నాయకులు యాం పొంగు రాజా, నల్లబోతు శివ, పగిడిపర్తి తిరపయ్య తదితరులు పాల్గొన్నారు.రైతులకు పథకం వివరాలు తెలిపే పత్రికలు పంపిణీ చేయబడినప్పటికీ, అర్హులైన రైతులకు మద్దతు సొమ్ము ప్రారంభంగా అందజేయడం జరిగింది.రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వరద ముంపు ప్రాంతాలలో ముందస్తు చర్యలు





**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర శనివారం ఉదయం తన పర్యటనలో భాగంగా కృష్ణా నది ప్రవాహిక ప్రాంతాలైన పునమిఘాట్, భవాని ఘాట్,, సివిఆర్ ఫ్లైఓవర్, ఊర్మిళ సుబ్బారావు నగర్ పర్యటించి వరద ముంపు ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వరద ముంపు ప్రాంతాలలో ముందస్తు చర్యల్లో భాగంగా ఆయిల్ ఇంజన్, మిషనరీతో వరద నీరు ప్రవాహం నివాస ప్రాంతాలకు రాకుండా చర్యలు తీసుకొని ఫ్లడ్ డ్యూటీ టీమ్స్‌ని ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఊర్మిళ సుబ్బారావు నగర్, సివిఆర్ ఫ్లై ఓవర్ మేజర్ ఔట్ ఫాల్ డ్రైన్‌లలో జరుగుతున్న డీసిల్టింగ్ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నగరంలో డిసిల్టింగ్ పనులను నిరంతరాయంగా చేస్తుండాలని ఎప్పటికప్పుడు సిల్ట్‌లను తీస్తూ నీటి ప్రవాహానికి ఎటువంటి అంతరాయం లేకుండా చూసుకోవాలని అన్నారు. ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ ఆర్. శ్రీనాథ్ రెడ్డి, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ కె.అర్జునరావు, చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, సూపరిండెంటింగ్ ఇంజనీర్ పి. సత్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె. శ్రీనివాస్, డిప్యూటీ సిటీ ప్లానర్ చంద్రబోస్, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ, సిబ్బంది పాల్గొన్నారు.


# తల్లిపాలలో విలువ కట్టలేని పోషకాలు ఉన్నాయి : కటకం




**పెడన,మేజర్ న్యూస్:** బిడ్డ పుట్టిన తర్వాత ఆరు నెలల వరకు బిడ్డకు తల్లిపాలు ఎంతో పోషకాలను అందిస్తాయని ప్రతి తల్లి తన బిడ్డకు తల్లిపాలనే ఇవ్వాలని వైసిపి కౌన్సిల్ సభ్యులు కటకం ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమాన్ని స్థానిక 5వ వార్డులో గల అంగనవాడి కేంద్రంలో ఐ సి డి సి ప్రాజెక్ట్ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆగస్టు 1 నుండి 7 వరకు ప్రపంచవ్యాప్తంగా తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని జరుపుకోవడం జరుగుతుందన్నారు. ఇది ఒక అంతర్జాతీయ కార్యక్రమంగా కూడా రూపుదిద్దుకున్నన్నారు. పిల్లలు జననానంతరం తల్లిపాలు ఇవ్వడం, తొలుత 6 నెలల పాటు ప్రత్యేక తల్లిపాలు, ఆ తరువాత పోషకాహారం సరఫరా చేయడం లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందని చెప్పారు. దీని ద్వారా శిశువుల ఆరోగ్యం, మాతృ ఆరోగ్యం, రోగనిరోధక శక్తి, భావోద్వేగ బంధం, పేదరిక తగ్గింపు, ఆహార భద్రత వంటి అంశాలపై దృష్టి పెట్టబడింది కావున అందరూ సదర విషయాన్ని దృష్టిలో పెట్టుకుని బిడ్డ పుట్టిన మొదటి ఆరు నెలలు సాధ్యమైనంత వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాల్సిందిగా కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మొహమ్మద్ ఖాజా, 6 వ వార్డు కౌన్సిలర్ అబ్దుల్ ఖయుమ్ కోమట్ల అనిల్ ఐసిడిఎస్ అధికారులు ఉన్నారు.

# స్వామిత్ర-ఆంధ్రప్రదేశ్ రీసర్వేప్రాజెక్టు గ్రామసభ






**నాగాయలంక ఆగస్టు 2 మేజర్ న్యూస్ :** మండలంలో నాగయలంక గ్రామ పంచాయితి కార్యనిర్వహణఅధికారి,జె.వి.వి పవన్ కుమార్, ప్రెసిడెంట్ అంకాలరావు, మండల రెవెన్యూ అధికారి. సి.హెచ్ వీరాంజనేయులు, గ్రామ వి.ఆర్ ఓ.బి.వి.లింగేశ్వరరావు, పుషడపు కనకదుర్గ,ప్రాజెక్టు సర్వే అధికారులు, మానేపల్లి పుష్ప నాగజ్యోతి,అనుజ్ఞ ఆధ్వర్యంలో స్వామిత్ర-ఆంధ్రప్రదేశ్ రీసర్వేప్రాజెక్టు గ్రామసభ సమావేశము జరిగినది.గ్రామ సభలో గ్రామములో జరుగు సర్వే విదానము, నూతన నియమ నిబంధనలు గురించి గ్రామ సభకు విచ్చేచిన నాగాయలంక గ్రామ ప్రజలకు వివరించినారు. సమావేశమునకు వచ్చిన గ్రామస్తులలో సర్వే విదానము గతములో చేసి రెడ్ మార్క్స్ వేసినారు కాని నూతన కట్టడాలు ఎక్కడ ఉన్నవో ఎప్పుడు నిర్మాణము చేసినారో, పంచాయతి ట్యాక్స్ ఎంత విధించినారో, అచ్చట భూములు, రోడ్లు, డ్రైనేజిలు, విడగొట్టలేదు అను చూ,గతములో నాగాయలంక గ్రామ పంచాయితిలో ( రోడ్డు మార్జిన్ ) తీర్మాణముచేసిన భూములు, ఎవరి ఆదినములో ఉన్నవి, ఉద్యోగస్తులకు,ఇ చ్చినారా, భూమిలేని నిరుపేదలకు, ఇచ్చినారా, భూములు సర్వేప్రకారం ఎందుకు విడగొట్టలేదు అని ప్రశ్నించినారు. అధికారులు గతములో సర్వేసరిగా జరగకపోవడం బాధకరమని ఇప్పుడు నూతన ప్రభుత్వంలోఎటువంటి అక్రమార్కులులకు తావులేకుండా సక్రమముగా సర్వే నిర్వహించి గృహాలకొలతలతో, వాటిపైన నిర్మించిన అంతస్తూలలో వ్యాపార సముదాయలుగల షాపులు, కొలతలు తీసుకోను చూ,పంచాయతీరాజ్ నిబంధనలు అనుసరించి, గ్రామ పంచాయితికి, గ్రామ ప్రజలకు ఎటువంటి అసోకర్యాలు లేకుండా చేస్తామని తెలిపి ఉన్నారు.

# "అన్నదాత సుఖీభవ"తో రైతన్నలకు ఆసరాగా కూటమి ప్రభుత్వం



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ ఆగస్టు 02 :** సూపర్ సిక్స్ హామీల్లో ప్రతి రైతుకు ఏడాదికి రూ.20 వేల ఆర్థిక సాయంలో తొలి విడతగా ఒక్కో రైతుకు 7,000 (రాష్ట్ర ప్రభుత్వం రూ.5,000 చొప్పున, కేంద్ర ప్రభుత్వం రూ.2,000 చొప్పున) విడుదల చేసి కూటమి ప్రభుత్వం రైతన్నలకు ఆసరాగా నిలచిందని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. అన్నదాత సుఖీభవ(పిఎం కిసాన్ సమ్మాన్ నిధి) రైతన్నల ఆసరా విడుదల సందర్భంగా గుడివాడ నియోజకవర్గ స్థాయి రైతుల సమావేశం గుడ్లవల్లేరు లయన్స్ క్లబ్ ఆవరణలో శనివారం జరిగింది. ఈ సందర్భంగా గుడివాడ నియోజకవర్గంలోని 11,168 రైతులకు 7 కోట్ల 54 లక్షల రూపాయల జంబో చెక్కును రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు అట్లూరి దిలీప్, గుడివాడ నియోజకవర్గ జనసేన ఇన్చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, గుడ్లవల్లేరుమార్కెట్ కమిటీ చైర్మన్ పొట్లూరి రవికుమార్, గుడివాడ రూరల్ టీడీపీ అధ్యక్షులు వాసే మురళి, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ శాయన పుష్పావతి, జిల్లా టిడిపి ప్రముఖులు జంగం మోహనరావు, గుడ్లవల్లేరు జనసేన అధ్యక్షులు తోట చిన్నారిలు రైతులకు అందచేసారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవతో రాష్ట్రంలో 46 లక్షల 85 వేల 838 మంది రైతుల కష్టం తీర్చిన మంచి ప్రభుత్వం అన్నారు. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో అగ్రగామిగా నిలిపేందుకు, సూపర్ సిక్స్ హామీలతో ప్రజలందరినీ సంక్షేమ పథంలో పయనింపచేసేందుకు కృషి చేస్తున్నాయన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పోలవరపు వెంకట్రావు, శాయన ప్రసాద్, తోట మల్లిఖార్జునరావు, కౌతరం వల్లభనేని బాబూరావు, అబ్దుల్ సత్తార్, పాలేటి ఆంజనేయులు, వెంకటేశ్వరరావు, ఎంపిడిఓ ఇమ్రాన్, డిప్యూటీ ఎంపిడిఓ నరసింహారావు, తహశీల్దార్ లోకరాజు, మండల వ్యవసాయ అధికారి సునీల్, గ్రామ వ్యవసాయ అధికారులు ప్రసన్న తదితరులు, విఆర్వోలు శాయన ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



## మహితా పబ్లిక్ స్కూల్‌లో గ్రీన్ డే సెలబ్రేషన్స్

**కృష్ణలంక, మేజర్ న్యూస్ :** స్థానిక మహితా పబ్లిక్ స్కూల్ లో సందర్భంగా గ్రీన్ డేను ఎల్ కె జి, యు.కె.జి చిన్నారులు జరుపుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ముఖ్య అతిథిగా చైర్మన్ జె.సుధాకర్ రెడ్డి, డైరెక్టర్ అండ్ ప్రిన్సిపాల్ వరలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన విద్యార్థుల తల్లిదండ్రులకు, టీచర్లకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా డైరెక్టర్ అండ్ ప్రిన్సిపాల్ వరలక్ష్మి మాట్లాడుతూ చిన్నారులతో ముచ్చటిస్తూ మానవ జీవనంలో, ప్రకృతిలో ఎరుపు రంగు ప్రాధాన్యత, ప్రయోజనాలు గురించి చిన్నారులకు వివరించారు. విద్యార్థులు ఎరుపు రంగు దుస్తులు ధరించి, అవే రంగు పుష్పాలు, జీవాలు, పండ్లు, కూరగాయలు సేకరించి ప్రదర్శించారు. వాటి రూపాలను విచిత్ర వేష దారణలతో వివరించారు. ఎరుపు రంగుకు సంబంధించిన రైమ్స్ నృత్య రూపకంగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమాన్ని అకాడమిక్ డీన్ డి. సురేష్ కుమార్ రెడ్డి, అకాడమిక్ కోఆర్డినేటర్ ఏ గంగా, ఉపాధ్యాయులు పర్యవేక్షించారు.

## విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయమునకు చేరుకున్న కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ



**గన్నవరం, ఆగస్టు 2, మేజర్ న్యూస్ :** రోడ్డు రవాణ, రహదారుల శాఖ కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ శనివారం ప్రత్యేక విమానంలో విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయంనకు చేరుకున్నారు. అమరావతిలో పలు అభివృద్ధి కార్యక్రమాలు నిమిత్తం గన్నవరం చేరుకున్న కేంద్ర మంత్రికి బందరు పార్ల మెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి, గుంటూరు పార్లమెంట్ సభ్యులు డాక్టర్ పెమ్మసాని చం ద్రశేఖర్, విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని), గుడివాడ శాసనసభ్యులు వెనిగండ్ల రాము, జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ, జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావు, ఎయిర్పోర్టు డైరెక్టర్ లక్ష్మీ కాంతరెడ్డి, గుడివాడ ఆర్డిఓ జి బాలసుబ్రమణ్యం ఇతర ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, అధికారులు ఘనంగా స్వాగతం పలికారు.

## ఉద్యోగులపై ప్రత్యేక శ్రద్ధ చూపించిన ఎస్పీ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కృష్ణాజిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి చిన్న ఉద్యోగులపై కృష్ణా జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు ప్రత్యేక శ్రద్ధ చూపించారు. హోంగార్డులుగా విధులు నిర్వర్తిస్తూ పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలకు అప్లై చేసుకున్న కొంతమంది హోంగార్డ్ ఉద్యోగులు పోలీస్ కానిస్టేబుల్ గా అర్హత సాధించారు. దీనికి కృష్ణాజిల్లా ఎస్పీ ఎంతో కృషి చేశారని పలువురు హోంగార్డులు హర్షం వ్యక్తం చేశారు.హోంగార్డులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి కాంపిటీషన్ ఎగ్జామ్స్ కు ఎంపికవ్వాలని కృత నిశ్చయంతో జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు తన కార్యాలయంలో లైబ్రరీ ఏర్పాటు చేశారు. ఎస్పీ ఏర్పాటు చేసిన లైబ్రరీలో పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగానికి ప్రిపేర్ అయ్యి నేడు కృష్ణాజిల్లా హోంగార్డులు పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలను సాధించారు. పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించిన పలువురు హోంగార్డులను జిల్లా ఎస్పీ అభినందించారు.

విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య నందు చందర్లపాడు, ఇబ్రహీంపట్నం, మైలవరం, విసన్నపేట, గంపలగూడెం మండలాల్లో పని చేయుటకు విలేకరులు కావలెను.

ఇట్లు ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999